**పత్రికా ప్రకటన** తేది.27-01-2017.

# మహిళా రక్షక్ బృందాలు ఏర్పాటు- నగరంలో పలు చోట్ల ఆకతాయిలను అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు.

ఈ రోజు ది.27.01.2017న సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో నగర డిప్యూటీ పోలీస్ కమీషనర్స్ లా అండ్ ఆర్డర్ 1 మరియు లా అండ్ ఆర్డర్ 2 వారి ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరంలో మహిళలు స్వేచ్చగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందాలలో కానిస్టేబుల్ స్థాయినుండి ఎస్.ఐ.స్థాయి వరకు ఉంటారు. ఈ బృందాలలో మహిళా పోలీసులతో పాటు పోలీసులు కూడా ఉంటారు.

ఈ క్రమంలో విజయవాడ నగరంలో 50 మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. నగరంలో సుమారు 64 సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించడం జరిగింది. వీటిల్లో ముఖ్యంగా థియేటర్స్, మాల్స్, బస్టాప్‌లు, రైల్వేస్టేషన్స్, కళాశాలలు, పాఠశాలలు, మరియు ఇతర ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ఈ ప్రదేశాలలో మహిళా రక్షక్ బృందాలు మహిళలపై ఈవ్‌టీజింగ్ మరియు ఏ ఇతర ఇబ్బంది కరమైన పరిస్థితులకు లోను చేసినా వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఆ సంఘటనలను విడియో చిత్రికరణకూడా తీయడం జరుగుతుంది. వీటిని ఆధారంగా చేసుకుని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మహిళా రక్షక్ బృందాలు ఈ రోజు వివిధ ప్రాంతాలలో మహిళలను ఈవ్‌టీజింగ్ చేస్తున్న 14 మంది యువకులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరందరికి వారి తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఆ తరువాత వారిని ఈవ్ టీజింగ్ క్రింద కోర్టుకు పెట్టడం జరుగుతుంది. రెండో సారి పట్టుబడితే వారిపై నిర్భయా యాక్ట్ క్రింద కేసులు కట్టడం జరుగుతుంది. అప్పటికి వారు అలవాట్లు మానక మహిళలను ఇబ్బంది పెడితే వారిపై సస్పెక్ట్ షీట్ లేదా రౌడీషీట్ తెరవడం జరుగుతుంది.

అంతే కాకుండా ప్రతి స్టేషన్‌లో మహిళా మిత్ర సమన్వయ కర్తలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 నుండి 15 మంది మహిళలను స్వచ్ఛందంగా మహిళా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కృషి చేసే వారిని ఆహ్వానించడం జరిగింది. వీరు ఆ స్టేషన్ పరిధిలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించడం వాటిపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం మరియు వివిధ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు. ప్రతి మహిళలు వారికి ఏ సమస్య ఉన్నా ఈ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేయవచ్చు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వారి సమస్యలను ఈ బృందాలు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం మరియు వాటి వివరాలను పై అధికారులకు తెలియజేసి తదుపరి కార్యాచరణ తెలుసుకోవడం జరుగుతుంది. దీని వలన బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుంది.

మహిళలు మరియు యువతులు మీ కంటి ముందు ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను ఆకతాయిలు ఎటువంటి ఇబ్బందులకు గురిచేయడం వంటివి జరిగితే వెంటనే డయల్ 100 లేదా మహిళా మిత్ర సమన్వయ కర్తలకు ఫోన్ ద్వారా తెలియజేసిన సత్వరమే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అంతేకాకుండా ఈ సమావేశానికి వచ్చిన వారితో విజయవాడ నందు పోలీసు వారి ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కుటుంబ తగాదాలతో వచ్చే భార్యభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి భార్యభర్తలు విడిపోకుండా ఉండటానికి చూస్తారని చెప్పినారు. అదే విధముగా మహిళాల ద్వారా మహిళలను చైతన్యవంతులను చేసి, ప్రోయాక్టివ్ పోలీసింగ్ చేస్తామని చెప్పినారు.

ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ పోలీస్ కమీషనర్ లా అండ్ ఆర్డర్ శ్రీ కోయప్రవీణ్ ఐ.పి.యస్ గారు, డిప్యూటీ పోలీస్ కమీషనర్ లా అండ్ ఆర్డర్ శ్రీ పాలరాజు ఐ.పి.యస్ గారు, ఏ.సి.పి.నార్త్ శ్రీ శ్రావణిగారు, మరియు మహిళా రక్షక్ బృందాలు పాల్గొన్నారు.

---xx---